

తెలంగాణ కవిసమ్మేళనంలో పాల్గొన్న జిల్లా కవులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం జరిగిన తెలంగాణ సాహిత్య దినోత్సవం కవిసమ్మేళనంలో జిల్లాకు చెందిన కవులు కె. లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కవిసమ్మేళనంలో డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ "శిథిలమే శిఖరం", కె.లక్ష్మణ్ గౌడ్ "నూతన శకం " కవితలను చదివారు. అనంతరం కార్యక్రమ ముఖ్యఅతిథి, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీశంకర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, అకాడమీ కార్యదర్శి బాలాచారి, సభాధ్యక్షులు ప్రముఖ కవి శ్రీరామోజు హరగోపాల్ లు లక్ష్మణ్ గౌడ్, భీంపల్లి శ్రీకాంత్ లను శాలువా, నగదుతో సన్మానించారు.

నేడు పట్టణంలో 2కే రన్

నవ తెలంగాణ -జడ్చర్ల

తెలంగాణ దశాబ్ది సంబరాలలో భాగంగా సోమవారం జడ్చర్ల పట్టణంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు స్థానిక సీఐ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వరకు 2కే రన్ నిర్వహిస్తామని ఉదయం 5 గంటల 45 నిమిషాలకు పాల్గొనేవారు యువకులు ప్రజలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు రావాలని ఆయన కోరారు. 2కే రన్ లో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

బడికి వేళాయెరా..!

- మోగిన బడిగంట
- నేటి నుంచి పాఠశాలలు షురూ.
- ముగిసిన వేసవి సెలవులు

నవ తెలంగాణ-నర్వ

వేసవి సెలవులు ముగిశాయి.... నుంచి బడి గంట మోగనున్నది.యథావిధిగా సమస్యలతోనే కొత్త విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి. మండల వ్యాప్తంగా 27 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 4 వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు.ఈ నెల 3 నుంచి నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మరో కొంత



మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరారు.

.ప్రభుత్వ బడులు సహా కేజీబీవీలు,ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం 2జతల దుస్తులు అందిస్తుంది.విద్యార్థులకు అందజేయవలసిన దుస్తులకు సంబంధించిన క్లాత్ మాత్రమే జిల్లా కేంద్రానికి చేరింది.కానీ ఇంకా డ్రెస్సులు స్టిచింగ్ కాకపోవడంతో డ్రెస్సులు కూడా విద్యార్థులకు పంపిణీ చేయడం ఆలస్యమయ్యే అవకాశం ఉంది.విద్యాశాఖ ఆలస్యంగా ఆర్డర్ ఇవ్వడంతో దుస్తులు కూడా శాలలకు ఆలస్యంగా అందనున్నాయి.గత సంవత్సరం ఆగస్టు 15 వరకు కూడా విద్యార్థులకు దుస్తులు అందలేదు.ఈ సారైనా పుస్తకాలను,దుస్తులను త్వరగా అందించాలని విద్యార్థులు తల్లి తండ్రులు కోరుతున్నారు.మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది.చాలాచోట్ల విద్యా వాలంటీర్లను కూడా నియమించలేదనే విమర్శలు ఉన్నాయి.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అందని పుస్తకాలు

పాఠశాలలు పునః ప్రారంభ మవు తున్నా విద్యార్థులకు ఇప్పటి వరకు పుస్తకాలు అందలేదు. పుస్తకాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చేరినట్లు సమాచారం. పుస్తకాలను మండలాలకు పంపిణీ చేయకపోవడంతో పాఠశాలల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ ఆలస్యం జరుగనుంది

వేసవి సెలవుల అనంతరం సోమవారం (జూన్ 12) నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి.నిన్నటి వరకు ఆటపాటలతో ఆడుతూ పాడుతూ గడిపిన పిల్లలు మళ్లీ బ్యాగులేసుకుని బడికి బయలుదేరనున్నారు.ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు జోరుగా ఉన్నప్పటికీ అరకొర వసతులతోనే విద్యార్థులకు స్వాగతం పలుకనున్నాయి. వీటికి తోడు ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు తిప్పలు తప్పని పరిస్థితి నెలకొంది.

పాఠశాలలు పునఃప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి

విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. స్థానిక ప్రజాప్రతినిధులు వారికి దగ్గరగా ఉండే పాఠశాలల్లో పిల్లలకు స్వాగతం పలకాలని విద్యాశాఖ సూచించింది.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెరిగినందున బడుల్లో సౌకర్యాలపై సర్కార్ దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నాం.

వెంకటయ్య, మండల విద్యాధికారి

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట భద్రత



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించి, భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కె నరసింహ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతగా ఎలాంటి సంఘటనలు జరగకుండ మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.జిల్లా కేంద్రంలో ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 34 పరీక్ష కేంద్రాల్లో 12127 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావడం జరుగుతుందిని సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు నగరానికి వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సరయిన సమయంలో చేరుకోనేందుకుగాను జిల్లా పోలీసుల అధ్వర్యంలో అన్ని ఏర్పట్లను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రూప్-1 పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

మంచి ఫిట్నెస్ కోసమే కరాటే నేర్చుకోవాలి

- డీఎస్పీ మహేష్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మంచి ఫిట్నెస్ కోసమే కరాటే నేర్చుకోవాలని డీఎస్పీ మహేష్ అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్, ఏడో డాన్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో విద్యార్థులకు వార్షిక కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మహేష్ తన కార్యాలయంలో బెల్టు గ్రేడింగ్ పరీక్షలో బెల్టులు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ విద్యార్థులను అభినందించారు. డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ మంచి ఫిట్ నెస్, ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్నో స్టేడియంల నిర్మాణం అవుతున్నదని అన్నారు. జిల్లా కేంద్రంలో కరాటే శిక్షణ కోసం 1000 గజాల స్థలం, రూ. 10 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కరాటేలో విద్యార్థులు రాణించాలని కోరారు. కింగ్ షోటోకాన్ క్లబ్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రి విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి, తన చేతిలో మీదుగా సర్టిఫికెట్లు ఇప్పియ్యడం ఆనందంగా ఉందన్నారు. కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో మహ్మద్ అవేజ్, అర్మానుద్దీన్, షేక్ మహ్మద్ సూఫియాన్, అబ్దుల్ రజాక్ అర్బాజ్ ఎల్లో బెల్టులు, ఎండి. అర్మాన్అలీ గ్రీన్ బెల్టు, షాయిస్త మరియం, మునజ్జ సదాఫ్ 'బ్లూ బెల్టులు, మెహవిష్ మనాల్ పర్పుల్ బెల్టు, సాయిప్రణీత్ బ్రౌన్ బెల్టులు, ఎండి.సూఫియాన్ అలీ, ఎండి. ఫర్హాన్ అలీ, సయ్యద్ ఉమర్, అబ్దుల్ కరీం, మెహ విష్ ఖాన్, అనయ పాతిన్ లు డబుల్ ప్రమోషన్ లో బ్లూ, గ్రీన్, ఆరెంజ్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ క్లబ్ చైర్మన్ లక్ష్మణ్ , వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, బ్లాక్ బెల్ట్ అర్ష్ జమీల్, సీనియర్ విద్యార్థులు మహేష్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు జడ్చర్లలో 2కే రన్

నవతెలంగాణ- బాలానగర్.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భముగా సోమవారం సాయంత్రం 5.45 గంటలకు 2 గంలకు రన్ ను నిర్వహించనున్నట్లు బాలానగర్ జయప్రసాద్ ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల లోని అంబేద్కర్ చౌరస్తా సర్కిల్ నుండి ప్రారబించి బడి న్యూ బస్టాండ్ పై ఓవర్ బ్రిడ్జి దగ్గర ముగించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిటు కేరన్‌లో పాల్గొనాల్సిందిగా కోరారు.

రాజాపూర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భముగా 12న జడ్చర్లలో ఉదయం5.45 గంటలకు 2 గంటలకు 2కే రన్ ను నిర్వహించనున్నట్లు రాజాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలిపారు. ఈ 2కె రన్ జడ్చర్ల లోని అంబేద్కర్ చౌరస్తా సర్కిల్ నుండి న్యూ బస్టాండ్ బ్రిడ్జి దగ్గర ముగించనున్నట్లు తెలిపారు. కావున రాజాపూర్ మండల ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల్ గ్రామానికి చెందిన లాలయెల్ల చెన్నయ్య 45అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం శ్రీధర్ గౌడ్ కు ఆవుల నరేందర్ తెలపటంతో వెంటనే వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు ఖర్చుల కోసం 5000/ రూపాయలు ఆవుల నరేందర్ తో అందించారు. ఈ కార్యక్రమంలోరైతు సమన్వయ సమితి అధ్యక్షుడు. బి. నర్సింగ్ రావు వార్డ్ మెబర్స్. ఆవుల నర్సింలు పి. జి. లింగం సి. శేఖర్.. యువ నేత ఆవుల నరేందర్ ఏ. యాదయ్య సి. మహేష్ . ఏ.విష్ణు జైపాల్ .గోవు శ్రీను సత్యం తదితరులు పాల్గొన్నారు.. ,

సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీకి సమయం ఇవ్వాలి ..

నవ తెలంగాణ మహబూబ్ నగర్

భారతీయ జనతా పార్టీ పూర్వ బిజెపి కార్యకర్తలతో బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లారెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సీనియర్ బిజెపి నాయకులు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. గత అనుభవాలను అందిపుచ్చుకొని కొత్త తరం నాయకత్వంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ గెలుపే ముఖ్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మీ యొక్క ఆశయాలు నెరవేరే సమయం దగ్గరలోనే ఉందని దానికోసం కొత్తతరం నాయకత్వంలో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమయం ఇచ్చి పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి .జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి .మాజీ మంత్రివర్యులు పి .చంద్రశేఖర్ సీనియర్ నాయకులు న్యాయవాది ఎస్ .పి వెంకటేష్. సీనియర్ నాయకులు దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య. మున్సిపల్ ఫ్లోర్ లీడర్, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య పాల్గొన్నారు.

చినుకు కోసం ఎదురుచూపులు

- దుక్కి రెడీ చినుకు కోసం ఎదురుచూపులు.
- మృగశిర కార్తి వచ్చిన నేటికీ నెల పైన చుక్క నీరు పడలేదు.
- ప్రతిరోజు ఉరుములు మెరుపులు.
- ఆకాశం వైపు ఎదురుచూస్తున్న రైతన్నలు.





బాలానగర్ : రైతులకు అనువైన కార్తులు రోహిణి కార్తీ .మృగశిర కార్తి ఈ రెండు కార్తులలో వర్షాలు పడితే రైతులు విత్తనం వేస్తే తప్పనిసరిగా అనుకున్నంత దిగుబడి వస్తుందని నాటి నుండి నేటి వరకు రైతుల నమ్మకం మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో నేటికి ఒక్క చుక్క చినుకు పడకపోవడంతో రైతులు ప్రతిరోజూ ఉరుములు మెరుపులతో కాలం గడుపుతున్నారే తప్ప ఒక చినుకు కూడా పడటం లేదని రైతులు తెలిపారు .ఇప్పటికే రైతులు వర్షాధారంపై ఆధారపడిన రైతులు రసాయన ఎరువులు విత్తనాలు తెచ్చి సిద్ధంగా పెట్టుకున్నారు. ప్రతిరోజు వర్షం వచ్చే మాదిరిగా ఉరుములు మెరుపులతో ఆకాశము భూమి దద్దరిల్లుతుందే కానీ చినుకు మాత్రం పడటం లేదని రైతన్నలు తెలిపారు. ఆలస్యం అయినకొద్ది పంట దిగుబడి తక్కువ వస్తుందని రైతుల నమ్మకం అందుకే రోహిణి కార్తీ .మృగశిర కార్తిలో వర్షాలు సమృద్ధిగా పడితే రైతులు విత్తనాలు విత్తుకుంటే అనుకున్నంత దిగుబడి వస్తుందని నాటి నుండి నేటి వరకు రైతుల నమ్మకం ఇప్పటివరకు బోరుబావుల కింద రబీ సీజన్లో పండించిన వరి ధాన్యం ప్రభుత్వానికి అమ్మిన ఇప్పటివరకు తమ ఖాతాలో చిలి గవ్వ పడలేదు పెట్టుబడి లేక రైతన్నలు దళారుల వద్ద అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది ప్రభుత్వం పెట్టుబడి ఇస్తుందని చెప్పారు. కానీ ఇంతవరకు పెట్టుబడి లేదు గిట్టుబాటు లేదని రైతులు.

మండుతున్న ఎండలు : గతంలో ఇలాంటి ఎండలు ఎన్నడు లేవని ఈ సంవత్సరం మండుతున్న ఎండలకు రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి ఎండలు తమ ఎప్పుడు చూడలేదని రైతులు తెలిపారు.

గోల్కొండ కవుల సంచికతో విమర్శకులకు సమాధానం..

- ఘనంగా తెలంగాణ సాహిత్య దినోత్సవం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో కవులే లేరన్న విమర్శలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు, శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి అన్నారు. సామాజిక మార్పు కోసం నిరంతరం తపించిన మహనీయుడు సురవరం అని అన్నారు. స్థానిక ప్రజల కడగండ్ల గురించి ఆయన పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక అధ్యాయమన్నారు. ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశారని తెలిపారు. ఆ మహనీయుని



ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కలెక్టర్ రవి నాయక్, ఎస్పీ కె నరసింహ, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కౌన్సిలర్లు కట్టా రవికిషన్ రెడ్డి, అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి మహేష్ , డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, రెడ్డి సేవా సంఘం నాయకులు ఇంద్రసేనారెడ్డి, ధనుంజయ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో 14 రకాల వస్తువులు ఇవ్వాలి

- ఇల్లు ,ఇళ్ల స్థలాలు తక్షణం కేటాయించాలి
- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్

నవతెలంగాణ -మహబూబ్ నగర్

రేషన్ షాపుల్లో 14 రకాల వస్తువులు ఇవ్వాలని, ఇల్లు ,ఇళ్ల స్థలాలు తక్షణం కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ హాజరై ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి పదేళ్లు గడుస్తున్న పేదలకు నిత్యావసర సరుకులు రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులు ఎందుకు సరఫరా చేయడం లేదన్నారు. కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వ్యవహారం ప్రజలకు వ్యతిరేకంగా నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం, జీఎస్టీ పేరుతో రాష్ట్రాల వాటాను లాక్కోవడం,ఫెడరలిజానికి తిలోదకాలు ఇవ్వడం తదితర ప్రజా వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శికురుమయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు భాను ప్రసాద్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు రేషన్ కార్డులు, పెన్షన్లు ,ఇల్లు ,ఇళ్ల స్థలాలు దళిత బంధు ,కళ్యాణ లక్ష్మి తదితర



పథకాల్లో అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 12 నుంచి 18 వరకు సర్వేలు నిర్వహించి ,19న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, జూలై మూడున కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా, ఎమ్మెల్యేలకు మంత్రులకు రాయబారాలు తదితర చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి డబల్ బెడ్రూంలు అర్హులకు అందరికీ తక్షణం పంచాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు సరఫరా చేయాలని ,ఇళ్ల స్థలాల పట్టాలున్న వారికి ఇల్లు కట్టడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు.అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ పథకాలన్నీ అమలు పరచాలని ప్రభుత్వ భూములను పేదలకు ఇండ్ల స్థలాల కోసం పంచాలని వారి డిమాండ్ చేశారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులు సరఫరా చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాజ్‌కుమార్,జగన్ ,భగవంతు గోనెల రాములు,రాములు, పాండు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డెక్కిన ఇళ్లు.. లక్షల్లో ముడుపులు...!

- జడ్చర్లలో ఆక్రమణకు కాదేదీ అడ్డు
- కౌన్సిలర్ నుంచి కమిషనర్ వరకు ముడుపుల?

నవ తెలంగాణ - జడ్చర్ల

కొత్త ఇంటి నిర్మాణానికి అనుమతుల కోసం వెళితే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోగా అనేక ఆంక్షలతో ప్రభుత్వాధికారులు అనుమతులు ఇస్తారు... అతిక్రమిస్తే ఆ ఇంటి నిర్మాణాలను ఆపడం లేదా కూల్చివేయడం చేస్తుంటారు... ఇది అందరికీ అనుకుంటే పప్పులో కాలేసినట్టే అవుతుంది జడ్చర్లలో మాత్రం లక్షలు జేబులో పెట్టుకొని చేతులు తడిపితే నిబంధనలను దేవుడు ఎరుగు కానీ ప్రభుత్వ రోడ్లనే కబ్జా చేయొచ్చని కొందరు వాపోతున్నారు. ఇందుకు నిదర్శనం జడ్చర్ల పట్టణంలోని ప్రధాన రహదారి అయిన నేతాజీ చౌరస్తా సిగ్నల్ గడ్డ సమీపంలో నిర్మిస్తున్న ఇంటి ప్రహరి. ఎప్పటినుంచో ఉన్న పిల్ల బాటను కబ్జా చేస్తూ ఏకంగా ఆర్ అండ్ బి రోడ్డు కు ఆనుకొని గోడ కట్టడం. మరి పట్టణంలో అధికారులు కానీ మున్సిపల్ పాలకులు కానీ చైర్ పర్సన్ కానీ లేరా అంటే అందరూ ఉన్నారు. అయినా సరే మా జేబులో ఉన్నారు అన్న చందంగా





ఇంటి యజమానులు ఇంటి నిర్మిస్తున్నారు. ప్రభుత్వానిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేసేటప్పుడు ఆన్లైన్లో మున్సిపాలిటీ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుంచి అధికారులు పరిశీలించి ఆ దరఖాస్తును మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సిఫారసు చేస్తారు. కానీ జడ్చర్ల కార్యాలయంలో ఆ వింగ్ లేకపోవడంతో కమిషనర్ పాలకులు చెప్పిందే వేదంగా నడుస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక అసలు విషయానికి వస్తే పట్టణంలోని ఎక్కడ కొత్త ఇంటి నిర్మాణం జరుగుతున్న కాలనీ కౌన్సిలర్, చైర్పర్సన్,కమిషనర్ వరకు అందరి చేతులు తడపాలని కొందరు ఇంటి నిర్మాణ దారులు వాపోతున్నారు. 3వ వార్డులోని గౌరీ శంకర్ కాలనీ లో రోడ్డు ను ఆక్రమించి ఇంటిని నిర్మిస్తు ఏకంగా 15ఫీట్ల రోడ్డు ను కబ్జా చేసి నాగర్ కర్నూలు రోడ్డు కు కొంపౌడ వాల్ కడుతున్న అధికారులు కానీ పాలకులు కానీ అపడంలేదంటే ఎన్ని లక్షలు ముట్టివుంటాయో అని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే ఆక్రమణ పై పాలకులను వివరణ అడిగితే అటువైపు రోడ్డు అక్రమించారు ఇటువైపు కడితే తప్పేంటని అక్రమార్కులకు మద్దతు ఇస్తున్నారంటే వారి చిత్తశుద్ధి ఇట్టే అర్థం అవుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కానీ జిల్లా అధికారులు కానీ అక్రమ నిర్మాణాలు అపి రోడ్డును కాపాడి సెట్ బ్యాక్ విడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

జడ్చర్ల పట్టణంలోని ప్రధాన రహదారి అయిన నేతాజీ చౌరస్తా సిగ్నల్ గడ్డ సమీపంలో నిర్మిస్తున్న ఇంటి ప్రహరి. ఎప్పటినుంచో ఉన్న పిల్ల బాటను కబ్జా చేస్తూ ఏకంగా ఆర్ అండ్ బి రోడ్డు కు ఆనుకొని గోడ కట్టడం. మరి పట్టణంలో అధికారులు కానీ మున్సిపల్ పాలకులు కానీ చైర్ పర్సన్ కానీ లేరా అంటే అందరూ ఉన్నారు. అయినా సరే మా జేబులో ఉన్నారు అన్న చందంగా ఇంటి యజమానులు ఇంటి నిర్మిస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకుంటాం

పట్టణంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా రోడ్లను ప్రభుత్వ స్థలాలను పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

లక్ష్మీరవిందర్, చైర్ పర్సన్

పరిశీలించి ఫిర్యాదు చేస్తా

గౌరీ శంకర్ కాలనీలో నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి కానుకొని అక్రమ నిర్మాణం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది పరిశీలించి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తా.

సతీష్ వార్డ్ కౌన్సిలర్

నిర్మాణం ఆపడం జరుగుతుంది



నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనుమతుల ప్రకారమే ఇంటి నిర్మించుకోవాలి లేదంటే నిబంధనల ప్రకారం కూల్చి ఇవ్వడం జరుగుతుంది. మూడో వార్డులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణా పనులు ఆపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

షేక్ మొహమ్మద్, కమిషనర్



బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవ తెలంగాణ- వీపనగండ్ల

తూముకుంట , గోవర్ధనగిరి గ్రామాలకు డబల్ రోడ్డు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా వీపనగండ్ల నుంచి గోవర్ధనగిరి వరకు బీటీ రోడ్డు, పనులకు ఆదివారం మండల కోఆప్షన్ సభ్యురాలు మౌలానా బి ఎంపీపీ కమలేశ్వరావు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా టెంకాయ కొట్టి పనులు ప్రారంభం చేశారు పనులు త్వరగా తిన చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని గ్రామస్తులు కోరారు

నేడు 'తెలంగాణ రన్'

నవతెలంగాణ - వనపర్తి

దశాబ్ది వేడుకలలో భాగంగా సోమవారం పోలీసు శాఖ, క్రీడా యువజన శాఖ ఆధ్వర్యంలో ఉదయం గం.6.00 లకు " తెలంగాణ రన్" నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఏకో పార్కు వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్షలు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ - 1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ -1 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఆయన అన్నారు. పరీక్షలు నిర్వహించే విధానాన్ని సి.సి. కెమెరాల ఫుటేజీల ద్వారా ఆయన పరిశీలించారు. పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, డి.ఎస్.పి ఆనంద రెడ్డి, సీ.ఐ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

3,173 మంది అభ్యర్థుల హాజరు

జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలు రాసే అభ్యర్థులకు 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు . జిల్లాలో మొత్తం 4,343 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 3,173 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లుపేర్కొన్నారు. 1170 మంది అభ్యర్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 73.06 శాతం హాజరు నమోదు అయినట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పథంలో.. అక్షర హైస్కూల్

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని శ్రీనివాస కాలానిలో గల అక్షర హైస్కూల్ ఎంతెంతయి వటుడింతై అనే చందంగా అభివృద్ధి పథంలో నడుస్తున్నది. పాఠశాల 2011లో ఇంగ్లీష్ మీడియం లో ప్రారంభించారు. మొట్టమొదటిసారి పదవ తరగతి బ్యాచ్ 2015బి 16., సంవత్సరంలో కేవలం 8 మంది విద్యార్థులతో పరీక్ష రాసి అందరూ ఉతీర్ణత సాధించారు. అప్పటినుంచి ఇప్పటివరకు అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్నది. గత పదవ తరగతి ఫలితాల్లో 50 మంది గాను 50 మంది 100% ఉత్తీర్ణత సాధించినారు. బి అక్షయ కె ఆకాష్ పాఠశాల టాపర్లుగా నిలిచినారు. ప్రస్తుతం 1100 మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారు. కేరళ ఉపాధ్యాయులచే బోధన,హాస్టల్ వసతి, పాఠశాల బస్సులు కూడా కలవు, ఎలాంటి ప్రవేశ రుసుము లేదని పాఠశాల డైరెక్టర్లు ఎస్ నాగేశ్వర్ ,బి దామోదర్, కే మహేష్ పేర్కొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవ తెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వికలాంగులకు పింఛన్ పెంచినందుకు పెబ్బేరు పురపాలక కేంద్రంలో సుభాష్ చౌరస్తా నందు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి కౌన్సిలర్లు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని చీరాభిషేకం చేశారు. వికలాంగులకు 3016 నుండి 4016లు చేస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగులు పాల్గొని ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలివ్వాలి

- కులాంతర వివాహాల కుటుంబ సంస్థ

ఆర్గనైజర్, శ్రీనివాసులు.

నవ తెలంగాణ -ఆత్మకూరు

కులాంతరవాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ విద్య ప్రోత్సాహకాలు పెంచాలని ,ఏ శ్రీనివాసులు ఒక ప్రకటనలో లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాంతర వివాహం చేసుకున్న వారికి ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలని, అదే విధంగా డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని, షెడ్యూల్ కులాల వారికి ఇస్తున్న దళిత బంధు పథకంలో కులం తర్వాత చేసుకున్న వారికి చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని. భూమిలేని నిరుపేదలకు కనీసం రెండు ఎకరాల భూమి కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

బీఆర్ఎస్ తోనే పల్లెల్లో ప్రగతి

నవతెలంగాణ - వీపనగండ్ల

బీఆర్ఎస్ తోనే పల్లెల ప్రగతి సాధ్యమైందని బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ అన్నారు ఆదివారం రోజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలు హరితహారం మొక్కల పెంపకం, నర్సరీలో మొక్కలు పెంపకం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా దళిత బంధు రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్లు, దివ్యాంగులకు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంపు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కె దక్కిందన్నారు బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

నలుగురిలో

బీఆర్ఎస్ టికెట్ ఎవరికో..?

- మొదటి వరుసలో
  ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి..!












నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

అసెంబ్లీ ఎన్నికలకు మరో ఐదు నెలల గడువు మాత్రమే ఉండడంతో కల్వకుర్తి నియోజకవర్గం లో అధికార బీఆర్ఎస్ టికెట్ దక్కించుకునేందుకు పలువురు నాయకులు మరంగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ పై పార్టీ అధిష్టానం అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం సాగుతున్న నేపథ్యంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడి నుంచి కొత్త వ్యక్తికి పార్టీ టికెట్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలోనే నియోజక వర్గానికి చెందిన ప్రస్తుత ఎమ్మెల్యేతో పాటు మరో ముగ్గురు ముఖ్య నాయకులు పార్టీ టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఇటీవల పలుమార్లు నిర్వహించిన సర్వేలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేరు ముందు వరుసలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలోనే నలుగురిలో టికెట్టు ఎవరికి దక్కుతుంది అనే చర్చ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. మరోసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రయత్నిస్తుండగా, గత అసెంబ్లీ ఎన్నికలలో టికెట్టు ఆశించి భంగపడ్డ కసిరెడ్డి నారాయణరెడ్డి ఈసారి ఎలాగైనా టికెట్ దక్కించుకొని ఎమ్మెల్యే ఎన్నికల బరిలో నిలవాలని ప్రయత్నిస్తున్నారు. నగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ సైతం రాబోయే ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ జైపాల్ యాదవ్ కు టికెట్ రాకపోతే బీసీ కోటాలో నాకే టికెట్టు వస్తుంది అనే ధీమాలో బాలాజీ సింగ్ ఉన్నారు. వారితోపాటు పార్టీ సీనియర్ నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి గత కొంతకాలంగా నియోజకవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలలో దూసుకు పోతున్నారు. రాబోయే ఎన్నికలలో పోటీ చేసేందుకు అధిష్టానం పై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద అధికార పార్టీ లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ టికెట్టు ఎవరికి వస్తుందో అనే అంశం అంతుచికడం లేదు. కాకపోతే నలుగురు నాయకులు పార్టీ కార్యక్రమా లలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఎవరికి ఉంటాయో వేచి చూద్దాం.!.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

- రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్ శాఖ మంత్రి
  సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







నవతెలంగాణ- వనపర్తి

క్రియాశీల ఉద్యమ కారుడు, గొప్ప కవి, రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి మన సురవరం ప్రతాపరెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన "కవి సమ్మేళనం" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కవులకు, కళాకారులకు ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించిందన్నారు. అందుకే మన కవులు కళాకారులను గుర్తుంచుకొని వారికి సన్మానం చేసుకోడానికి నేడు సహిత్య దినోత్సవం జరుపుకొని తెలంగాణలో కీర్తిశేషులైన దిగ్గజ కవులు, రచయితలతో పాటు సమకాలీన కవులకు సన్మానం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇతర ప్రముఖులతో కలిసి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన అనంతరం 500 మంది కవులతో రచించిన "సురవరం తెలంగాణం" 3వ కవితా సంపుటిని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రము సిద్ధించి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది వేడుకలలో భాగంగా "కవి సమ్మేళనం" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించటం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో సాహితీ వేత్తలు, కవులు, రచయితలు వాటి సాహిత్యం ద్వారా ప్రజల్లో ఉద్యమ స్పూర్తిని అందించారన్నారు. రాజకీయ, సాంఘిక, సంపాదకుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా, రచయితగా, క్రియాశీల ఉద్యమ కారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి అని మంత్రి అన్నారు. ప్రాథమిక హక్కుల గురించి పోరాడారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని ఆయన అన్నారు. తెలంగాణలో కవులే లేరు అన్న నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని "గోల్కొండ కవుల సంచిక" గ్రంధాన్ని రచించారన్నారు. 1952లో వనపర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారని ఆయన అన్నారు. తెలుగు భాషకు, సంప్రదాయాలకు, వ్యక్తిత్వానికి, ఉనికిని తన రచనల ద్వారా చాటిచెప్పారని ఆయన అన్నారు. తెలుగు కవి, సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి నారాయణ రెడ్డి అని, ఆయన రచించిన "విశ్వంభరా" కావ్యం ప్రసిద్ధి చెందిందని, ప్రాచీన నాగరికత నుండి ఆధునిక నాగరికత వరకు విశ్వంభరా కావ్యంలో పొందుపరిచి ఉన్నట్లు మంత్రి సూచించారు. తెలుగు అధికార భాషగా ఏర్పడటానికి, ప్రజల స్థితిగతులలో మార్పు రావాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కృషి చేసిన వ్యక్తి అని మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి సురవరం ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులకు, సి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సాహితీవేత్తలు, రచయితలు, కవులు భాషకు గుర్తింపు చేస్తూ, అనగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి సాహితీవేత్తలు తమ కవితలతో, రచనలతో ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తారని ఆయన అన్నారు. "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" రచనలు సురవరం ప్రతాపరెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ నుండి అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శన, బాల భవన్ చిన్నారులతో, వ్యవసాయ కళాశాల విద్యార్థులతో, వైద్య కళాశాల విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అంతకు ముందు కవులు తమ కవితా గానంతో అలరించారన్నారు. 55 మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కవులకు ప్రశంస పత్రాలను, జ్ఞాపికలను అందజేసి వారిని సన్మానించినట్లు తెలిపారు. ముందుగా బతుకమ్మ, డప్పు వాయిద్యాలు, చెక్క భజన, గంగిరెద్దు వంటి వివిధ కళా ప్రదర్శనల ద్వారా మంత్రికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డి ఈ ఓ. గోవిందరాజులు, డి.ఐ.ఈ.ఓ. జాకీర్ హుస్సేన్, డాక్టర్ వీరయ్య, బలరాం, సురవరం ప్రతాపరెడ్డి, సి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు కృష్ణమోహన్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, సూరి పేట వెంకటేశ్వర్ రెడ్డి, చెన్నయ్య, రావులపాటి సీతారాం, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, జిల్లా అధికారులు, వైద్య, వ్యవసాయ కళాశాలల విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





70 సంవత్సరాలు దాటిన తీరని ఆకలి కేకలు



నవ తెలంగాణ- రేవల్లి

గోపాల్ పెట్ మండలం గ్రామ బుద్ధారనికి చెందిన, గొల్ల కురుమ చంద్రయ్య. భార్య రత్నమ్మ , ఈయనకి ఒక కుమార్తె లక్ష్మమ్మ (32) కూతురు కొత్తకోట మండలానికి చెందిన యువకుడితో పెళ్లి కుదిరింది. ఆ పెళ్లికి కావలసిన డబ్బు, చంద్రయ్యకు ఉన్న "అర్థ ఎకరా" భూమిని అమ్మి కూతురు పెళ్లి చేశాడు. కొంతకాలం తర్వాత భార్య రత్నమ్మ మృతి చెందడంతో, చంద్రయ్యకు పింఛన్ 2000/- రూపాయలు అందించారు. అయితే ఈయన కూతురు ప్రతి నెల నెలకు వచ్చి ముసలోని దగ్గర 2000/- పింఛను లాక్కొని ముసలోడు ఆకలి తో ఏడుస్తున్న పట్టించుకోకుండా వెళ్ళిపోతుంది. చంద్రయ్య ఎవరికి చెప్పుకోలేక మనసు కుషించిపోయాడు, ఆకలికి తట్టుకోలేక ఉండడానికి "జాగా" లేక బాధలో పిరికెడను అన్నం కోసం వెతుక్కుంటూ రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చిన్న స్కూల్ దగ్గరికి ప్రయాణించాడు. అక్కడ ఉన్న "అనాథలకు" భోజనం పెడుతున్న వారిని చూసి వారితో పాటు అన్నం పెట్టించుకుని తిన్నాడు. తన గమ్యానికి ఎక్కడికి పోవాలో అర్థం కాక చిన్న స్కూల్లో సేద తీరుస్తున్న టైంలో, నల్లాల రాములు అనే వ్యక్తి జాలి, దయ, కనికరం, లేకుండా "చంద్రయ్యను" ఇక్కడి నుంచి వెళ్ళిపో, నీకు ఏం అర్హత ఉందని దుర్భాషగా మాట్లాడుతూ స్కూలు తెరిస్తే పిల్లలకి ఇబ్బందిగా మారుతుందని బెదిరించి నెట్టేవేశారు. దీంతో నాగపూర్ బస్టాండ్లో వారం రోజులుగా ఉండిపోయాడు. ఇటువంటి వాళ్లు ఇంకా ఎందరో ఉన్నారు, ఎప్పుడు వీళ్ళ జీవితాలకు వెలుగు నింపుతుంది, మూడు పూటల భోజనం ఎప్పుడు దొరుకుతుంది.

మొరం టిప్పర్ల పట్టివేత



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సర్వేనెబర్ 104 గుట్టల దగ్గర అనుమతులు లేకుండా ఆదివారం రోజు అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను నారాయణపేట ఎస్సై సురేష్ పట్టు కున్నారు.టిప్పర్ డ్రైవర్లను ఎస్సై అనుమతి అడుగగా లేవన్నారు.ఆదివారం అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తుండడంతో ఎస్సై టిప్పర్లను పోలీస్ స్టేషనుకు తరలించారు.

బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి..

నవ తెలంగాణ- వెల్దండ

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనీ బాలల హక్కుల ప్రజధ్వని రంగారెడ్డి జిల్లా కన్వీనర్ కొమ్ము తిరుపతి అన్నారు. ఆదివారం శ్రామిక వికాస కేంద్రం కొల్లాపూర్ చైల్డ్ రైట్స్ అండ్ యు బెంగళూరు క్రై వారి సహకారంతో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా బాల కార్మికులు కల్పిస్తే మాకు కానీ,పోలీసు ,రెవెన్యూ,కార్మిక శాఖాకు కానీ సమాచారం ఇవ్వాలని తెలియజేస్తూ ప్రజా చైతన్య కార్యక్రమం బాల కార్మికులకు నిర్మూలనకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యంగా ఇటుక బట్టీలలో పిల్లలు ఉన్నట్లయితే సమాచారం ఇవ్వాలి అన్నారు. బడిబాట కార్యక్రమం లో ఏ ఒక్కరు కూడా బాల కార్మికులుగా మిగలకూడదని , బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక వారోత్సవ కార్యక్రమాలు కళాకారుల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తమన్నరు. బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచుకట్ల సుభాష్ మాట్లడుతూ.. విద్యా బాలల హక్కు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని తెలియజేశారు. బాల కార్మికులు ఎక్కడన్నా ఉన్నట్లయితే చైల్డ్ లైన్ కాల్ చేయాలి 1098 , 100 కు డయల్ చేయాల అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జి గురుమూర్తి , గురుపాటి పరమేష్ , గడ్డం రాంబాబు , గడ్డం ఎల్లేష్ , భీమనపల్లి లింగయ్య , వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


- రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు
  ఎన్ పీ వెంకటేష్
- ముగిసిన వేసవి కరాటే శిక్షణ శిబిరం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ పీ వెంకటేష్ అన్నారు. జిల్లా కేంద్రం బ్రాహ్మణవాడలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో శ్రీహనుమాన్ కరాటే. యోగా అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం వేసవి కరాటే శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ పీ వెంకటేశ్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. చిన్నారులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కరాటే శిక్షణ అందజేస్తున్న వెంకటేశ్ ను అభినందించారు. కరాటే మాస్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ వేసవి కరాటే శిక్షణ ను 40 రోజులపాటు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ ఉపాధ్యక్షులు కె.నర్సింలు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండ వెంకటేష్, జిల్లా యోగా సంఘం కార్యదర్శి బాలరాజు, ప్రశాంత్, నరేందర్ గుప్త, బాలకిష్టయ్య గౌడ్, జి. శ్రీనివాసులు, బుచన్న, సురేష్ కుమార్, శివ, సాంబ శివుడు, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 12 జూన్ 2023



కవిసమ్మేళనంలో వనపట్ల సుబ్బయ్య



నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన కవి వనపట్ల సుబ్బయ్య. హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొని "దసరా సంబురాల్లా దశాబ్ది ఉత్సవాలు" కవితాగానం చేశారు. అనంతరం కార్యక్రమ ముఖ్యఅతిథి, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, అకాడమీ కార్యదర్శి బాలాచారి, సభాధ్యక్షులు జూపాక సుభద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్యను శాలువా నగదుతో సన్మానించారు.

మైసమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్న భక్తులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన నాయనోని పల్లి మైసమ్మ జాతరకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు నాగర్ కర్నూల్ ,మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల, జిల్లాల నుంచే కాక ఇతర జిల్లాలైన హైదరాబాద్, రంగారెడ్డి, కర్నూల్ ఆత్మకూర్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మైసమ్మ దేవతలను దర్శించుకుని మొక్కలు తెచ్చుకున్నారు. ఈ ఆదివారం దాదాపుగా 80 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు, హుండీ ఆదాయం రూ.90వేలు వచ్చినట్లు ఆలయ సీఈవో రంగారావు తెలిపారు.

నల్లమట్టి దందాకు బీఆర్ఎస్‌కు సంబంధం నిరుపిస్తాం


- బహిరంగ చర్చకు ఎమ్మెల్యే సిద్ధమా? • బిఎస్పీ సవాల్



నవతెలంగాణ-కందనూలు

బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పతనం జిల్లా నుంచే ప్రారంభమైందన్నారు. సీఎం కేసీఆర్ సభను పట్టించుకోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు గురించి మాట్లాడకుండా, బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ భవనాన్ని ప్రారంభించుకుని వెళ్లడం సిగ్గు చేటని విమర్శించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని ప్రజలు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, ఆయన సీఈవో అని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే చట్టాలను, భారత రాజ్యాంగాన్ని చదవాలని చురకలు అంటించారు. నల్లమట్టి దందాలో అవినీతి లేదని చెబుతున్న ఎమ్మెల్యే మాటలను బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. ఎప్పుడూ, ఎక్కడ చర్చకు వస్తారో ఎమ్మెల్యే తెలుపాలని కోరారు. నల్లమట్టి దందాకు, బీఆర్ఎస్ పార్టీకి ఉన్న సంబంధాన్ని ఆధారాలతో సహా నిరుపిస్తామని సవాల్ విసిరారు. నల్లమట్టి దందా బాండ్ పేపర్స్‌ను, గ్రామ పంచాయతీ తీర్మానాలను విలేకరులకు అందజేశారు. ఎమ్ఎల్సీ దామోదర్ రెడ్డి ఏ పార్టీ మారిన ప్రజలకు ఉపయోగం లేదన్నారు. వ్యక్తిగత స్వార్థం కోసమే పార్టీలు మారే వ్యక్తి దామోదర్ రెడ్డి అని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో ముగ్గురు వ్యక్తులు, వారి వారసత్వ రాజకీయాలను బీఎస్పీ పార్టీ సమాధి చేస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బహుజనులు అంతా ఏకమై బీఎస్పీ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్ మాట్లాడుతూ.. దశాబ్ది వేడుకలు ఎందుకని ప్రశ్నించ్చారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వనందుకా, నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా అనీ అడిగారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కారంగి బ్రహ్మయ్య మాట్లాడుతూ..టీఎస్పీఎస్ దొంగలను అరెస్ట్ చేయకుండా, గ్రూప్ -1 పరీక్ష నిర్వహించడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, మండల అధ్యక్షుడు కళ్యాణ్, అసెంబ్లీ నాయకులు లక్ష్మణ్, దాస్ ముదిరాజ్, వెంకటేష్, బాల నాలుగు, మోగులాల్, కృష్ణ, జగన్, మబ్బు రాము, అశోక్, మధు, బాలరాజ్ పాల్గొన్నారు.

పాలెంలో కార్మికులకు వైద్య పరీక్షలు



నవ తెలంగాణ -కొత్తకోట

కొత్తకోట మండలం పాలెం గ్రామంలో తాపీ మేస్త్రీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి జిల్లా లేబర్ కార్యాలయం ఆధ్వర్యంలో కార్మికులకు ఆదివారం ముందస్తు ఆరోగ్యపరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ బీవోసీ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికుడు ఇట్టి పరీక్షలు చేయించుకునే వారికి రక్తపోటు చక్కర పరీక్ష, చెవిపరీక్ష, కంటి పరీక్ష, ఊపిరితిత్తుల పని తనము, మూత్ర పరీక్ష, గుండె పరీక్షతోపాటు మిగతా పరీక్షలను వైద్యుల పర్యవేక్షణలో చేసి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బీవోసీ కార్డు కలిగిన భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు జరిగినప్పుడు అభ్యర్థి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ఒక లక్ష రూపాయలు తోపాటు దహన సంస్కారంలకు రూ. 30 వేల రూపాయలను ప్రభుత్వం ద్వారా అందజేయబడతాయని తెలిపారు. అదే మాదిరి కార్మికులకు ఇద్దరు సంతానం పుట్టిన సందర్భంలో కార్మికుని ఆడపిల్లలకు పెళ్లి చేసే సందర్భంలో , ఆడపిల్లల కాన్పు సందర్భంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసినప్పుడు రూ. 30వేలు రూపాయలు అట్టి కార్మికుడికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాపల రాధరామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మైబు, సాయి దాబా రాజు, పాలెం ప్రెసిడెంట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

ధరూర్ : ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పీజీ సెంటర్లో పూర్తిస్థాయి అన్ని కోర్సులను ప్రారంభించాలని నాయకులు అన్నారు. జిల్లాలోని ఆదివారం టీఎన్జీవో భవనంలో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నేడు కేసీఆర్ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గద్వాల చుట్టూ ఉన్న రింగ్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి మాచర్ల నుంచి అలంపూర్ చౌరస్తా వరకు నాలుగు లైన్ల రోడ్డు వేయాలి గద్వాల నుండి ఐజ నాగలదిన్నె వరకు నాలుగు లైన్ల రోడ్లు పూర్తి చేయాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఇప్పటికీ పూర్తికాని 99,100 ప్యాకేజీలను వెంటనే పూర్తి చేసి గద్వాల, ఇటిక్యాల మండలాలకు సంపూర్ణంగా నీరును అందించాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో ప్రధాన కాలువలకు మధ్యంతర పిల్ల కాల్వ లైనింగ్ పూర్తి చేసి నీరును అందించాలన్నారు. అలంపూర్ నియోజకవర్గలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ మహిళా యూనివర్సిటీ కళాశాలను మంజూరు చేయాలి అసంపూర్తిగా ఉన్న ఐటిఐ కళాశాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



నవ తెలంగాణ- వెల్దండ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం వెల్దండ ఇల్లందులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి సమావేశంలో వివిధ రంగాలలో స్థిరపడిన ప్రతి విద్యార్థి కార్యక్రమానికి హాజరై తమ అనుభవాలను వారి పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిన కవి సమ్మేళనం

- అదనపు కలెక్టర్ మను చౌదరి

నవ తెలంగాణ- కందనూలు



ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కవికి మాత్రమే ఉందని అదనపు కలెక్టర్ మను చౌ దరి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారర్ నూతన సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా నిర్వహించిన కవి సమ్మేళనం అలరింపజేసింది. ఈ కవి సమ్మేళనానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా నలు మూలల నుంచి తరలివచ్చిన సుమారు 53 మంది కవులు తమ సందర్భోచిత కవి తా వచనాలతో సమ్మేళనానికి వన్నెలద్దారు. ఒకరికొకరు దీటుగా దశాబ్ద తెలంగాణ ప్రగతిని ప్రతిబింబించేలా అక్షర విన్యాసాలు, పదబంధాలను ప్రయోగిస్తూ సాహితీ పిపాసుల మనసులను రంజింపజేశారు. దాశరథి నుంచి జాలువారిన తెలంగాణ కోటి రతనాల వీణకు కొనసాగింపు అన్న చందంగా తెలంగాణ ఉద్యమ ప్రాశస్త్యం, పోరుబాటలో కందనూరు కవులు పోషించిన పాత్ర, సాహితీ లోకంలో ఈ ప్రాంతానికి గల ప్రత్యేకత గురించి కవులు వీనులవిందుగా తమదైన రీతిలో కవితాత్మకత ధోరణిలో అభివర్ణించారు. ప్రస్తుత దశాబ్ద పాలనలో తెలంగాణ సా ధించిన ప్రగతిని, తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధికి పోషిస్తున్న పాత్ర గురించి విడమరచి కవిత గానం ద్వారా చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ.. ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ ఈ దశాబ్ద కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది వసంతాలు నిండుతున్నందున తెలంగాణ స్ఫూర్తిని, ఈనాటి అభివృద్ధిని కవుల ద్వారా తిరిగి వినడం అద్భుతంగా ఉందని, ఎప్పుడైనా, ఏ సమయం లోనైనా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కవికి మాత్రమే ఉందన్నారు. ఎంతో మంది కవులు పద్య, వచన కవితల ద్వారా తెలంగాణ పోరా టంలోనే కాకుండా, సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రజలను ఉత్తేజితులను చేశారని చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో కవులది ప్రముఖ పాత్ర ఉందని అందరికీ తెలిసిందేనన్నారు. నేటి విద్యార్థులు రచనలు, కవితలు చదవాలని, తద్వారా జ్ఞాన సముపార్జన పెంచుకోవాలన్నారు. మరో ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ మాట్లాడుతూ.. కవిత్వం, సాహిత్యం వ్యక్తుల వ్యక్తిత్వానికి పునాదులని ఆయన పేర్కొన్నారు. మానవ సంబంధాలు అంతరించిపోతున్న ఈకాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో మంచి సమాజాన్ని చూడగలు గుతామన్నారు. కవులు సమాజ హితం కోరి వారి కవితల ద్వారా తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల పట్ల పిల్లలు ప్రవర్తిస్తున్న తీరు, పిల్లల మానసిక అశాంతిని తొలగించేందుకు తీసు కోవాల్సిన చర్యలు వివరించి ఇంత ఘనంగా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాంను అభినందించారు. అంతకుముందు డీపీ ఆర్‌వో సీతారాం మాట్లాడుతూ.. కందనూరు జిల్లా కావులకు ప్రసిద్ధి అని కవులు తమ కవిత గానంతో సమాజాన్ని ప్రభావితం చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కవుల గానం వాటి ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో సీతారాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్‌రావు, డీపీవో కృష్ణ, మిషన్ భగీరథ ఈఈ, జిల్లా యువజన సర్వీసుల క్రీడల శాఖ అధికారి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసులకు వాణిజ్య శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రధానం

నవతెలంగాణ-తెలకపల్లి



మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లికి చెందిన విద్యావేత్త, అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల శ్రీనివాసులుకు "తెలంగాణలో మద్యం వినియోగానికి ప్రేరణ కారకాలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భద్రతా చర్యలు " అనే అంశంపై పరిశోధన చేసినందుకు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వాణిజ్య శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టాను అందజేసినట్లు ఆదివారం గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో మద్యం వినియోగం తీరును ప్రభావితం చేసే ప్రేరణ కారకాలపై నాలుగు సంవత్సరాలు విస్తృత అధ్యయనం చేసి పూర్తి సమాచారాన్ని సేకరిం చినందుకు శ్రీనివాసులకు గౌరవ పీహెచ్‌డీ డాక్టరేట్‌ను ప్రధానం చేశారని తెలిపారు. అతడి పరిశోధనలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కారకాలు, సహచరుల ప్రభావం, మానసిక ప్రేరణలు ఈ ప్రాంతంలోని వ్యక్తులలో మద్యపాన అలవా ట్లను ఎలా ప్రేరేపిస్తాయో తదితర అంశాలను వారు వెల్లడించారు. వారు పరిశోధన ఫలితాలు మద్యం వినియోగదారులకు గణనీయంగా అవగాహన కల్పించడంలో దోహదం చేయడమే కాకుండా, విధానాలను రూపొందిం చడంలో విధాన నిర్ణేతలు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. తెలకపల్లి మండలం రాంరెడ్డిపల్లికి చెందిన వేముల శ్రీనివాసులు 1994లో ఉపాధ్యాయుడిగా 2001లో అధ్యాపకుడిగా 2010లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అంచెలంచెలుగా ఎదిగారు. వీరు ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేయుచున్నారు. యూజీసీఎన్ ఈడీ, ఎంఈడీ, ఎంఫిల్ కలిగిన డాక్టర్ శ్రీనివాసులును యువత ఆదర్శంగా తీసుకుని ఎదగాలని ప్రజలు కోరారు.

నేటి నుంచి పాఠశాలల పున: ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు

- డీఈవో డాక్టర్ గోవిందరాజులు



జిల్లాలో జూన్ 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం చేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. వేసవి సెలవుల తర్వాత జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవే ట్ పాఠశాలలు జూన్ 12 నుంచి ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ 2023-24 విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పనిచేస్తాయని తెలిపారు. సెలవులలో ఆటపాటలలో ఆనందంగా గడుపుతున్న పిల్లలను మళ్లీ పాఠశాలకు బయలు దేరాల్సిన సమయం వచ్చిందని తెలియ జేసేందుకు జూన్ 3 నుంచే ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 825 పాఠశాలలో 70 వేల మంది విద్యార్థులు పాఠశాలకు హాజ రయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే మండ లాలకు పాఠ్యపుస్త కాలను చేరవేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏకరూప దుస్తులను విద్యార్థు లకు అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతి పాఠశా లలో ఈ నెల 20న విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యా దినోత్సవం రోజు పాఠశాలలకు వందశాతం హాజరయ్యేలా చర్యలు తీసుకొని, విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను పండుగ వాతావరణంలో అందజేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలను సైతం అంద జేయనున్నట్లు ఆయన తెలిపారు.

పిడుగుపాటుకు 15 మేకలు మృత్యువాత

నవతెలంగాణ-గండీడ్

ఉరుములు మెరుపుల వడగళ్ల భారీ వర్షంలో పిడుగు పడి వ్యక్తి,15 మేకలు మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పెద్దవార్వాల్ లోచోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం కటికే బాల రాజ్ తన పొలంలో మేకలు మేపుతుండగా భారీ వర్షం రావడంతో పొలం దగ్గరలోని తన గుడిసెలో తాను తన భార్యకూతురు తలదాచుకున్నారు. ఒక్కసారిగా గుడిసెపై పిడుగు పడటంతో భర్త,15 మేకలు మృతిచెందాయి. భార్య కూతురుసురక్షితంగా బయట పడ్డారని, మృతుడికి నలుగురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిదిక్కుతోచని స్థి తిలో ఉన్న వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



యథేచ్ఛగా నిషేధిత పత్తి విత్తనాల అమ్మకాల జోరు

- సీజన్‌కు ముందే రైతులకు చేరివేత
- దళారుల చేతి వాటం కోట్లల్లో సంపాదన

నవతెలంగాణ - తిమ్మాజీపేట



మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పత్తి పంటసాగుకు అనుకూలమైన సారవంతమైన నల్ల రెగడి భూములు ఉన్నందున వానాకాలంలో దాదాపుగా 18 వేల ఎకరాల నుంచి 22 వేల ఎకరాల్లో పత్తి విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారు. ఇది ఆసరాగా చేసుకొని దళారులు ఈ నిషేధిత బీటీ 3పత్తి విత్తనాలను యథేచ్ఛగా సాగుకు విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి నుంచి చుట్టు పక్కల జిల్లాలకు సరఫరా చేసి అమాయక రైతులను ఆసరాగా చేసుకుని కోట్లల్లో సంపాదిస్తున్నారు. తిమ్మాజీపేట, తాడూర్, జడ్చెర్ల మండలాల్లో విత్తన షాపులు నిర్వహించే ప్రముఖ డీలర్లు పెద్ద పెద్ద రైతులు, దళారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో పోలీసుల తనిఖీ లో భాగంగా బీటీ త్రీ నిషేధిత ప్రతి విత్తనాలు పట్టుకుంటే తిమ్మాజీపేట మండలంలో మూలాలు బయటపడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత సంవత్సరం నకిలీ విత్తనాలు నిషేధించడంలో భాగంగా వ్యవసాయ శాఖ పోలీస్‌శాఖ అను బంధంలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో దాడులు నిర్వహించగా పట్టుబడిన వారు మండలానికి సంబంధించిన మూలాలు బయటపడుతున్నాయి. గతంలో రాజేంద్రనగర్, షాద్‌నగర్, జడ్చర్లలో పట్టుకున్న నకిలీ పత్తివిత్తనాల వెనక తిమ్మాజీపేట, తాడూరు మండలాలకు చెందిన వారు పట్టుబడి జైలుకు వెళ్లిన దాకలాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరము ప్రభుత్వం పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ పక్కా ధ్రుందీగా దాడులు, నిఘా పెట్టినప్పటికీ పత్తి విత్తన డీలర్ల ముసుగులో చాలా మంది నకిలీ పత్తి విత్తనాలు యథేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నా దీన్ని అరికట్ట లేకపోతున్నారు. నిషేధిత పత్తి విత్తనాల వలన రైతులు మోసపోవడమే కాక బీటీ పతివిత్తనాలు సాగు చేస్తే కలుపు మందు తప్పనిసరిగా (గ్లైపోసెట్) మందు వాడా ల్సి ఉంటుంది. దీంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. ప్రభుత్వం నిషేధించిన గ్లైపోసెట్ కలుపు మందును వాడడంతో అవశేషాలు భూమిలో కరిగి పోకుండా అలాగే ఉండి ఇతర పంటలు సాగు చేసి తినడంతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత నకిలీ విత్తనాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ పెద్ద మొత్తంలో దాడులు నిర్వహిస్తున్న దళారులు చాకచక్యంగా తప్పించుకుంటున్నారు. నిషేధిత బీటీ త్రీ పత్తి విత్తనాలు అలాగే గ్లైపోసెట్ కలుపు మందు విక్రయాలు కొనసాగించి కోట్లల్లో డబ్బును కుడకట్టుకుంటున్నారు. సీజన్‌కు రెండు మూడు నెలల ముందే నకిలీ విత్తనాలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఈ నిషేధిత బీటీ 3 అలాగే గ్లైపోసెట్ కలుపు మందుల విక్రయాల వెనుక తిమ్మాజీపేట, జడ్చర్ల మండల కేంద్రాల్లో చాలా సంవత్సరాల నుంచి విత్తన షాపులు నిర్వహిస్తున్న ఇద్దరూ ప్రముఖ డీలర్లు పాత్ర ఉన్నట్లు రైతులు, ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. మండల 22 షాపులు ఉండగా స్థానిక ఎస్సై శంషోద్దీన్‌తో కలిసి తనిఖీలు చేస్తున్నాం. రైతులు నష్టపోయే విధంగా నకిలీ, కాలం చెల్లిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రైతులందరూ లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి. నకిలీ విత్తనాలు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలి.

\- మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్

నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



జిల్లా కలెక్టర్ కార్యాలయం, నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాల యానికి తరలించి నందున (సోమవారం) "ప్రజావాణి కార్యక్రమం" నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్ర మానికి నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సకాలంలో హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలు ఈ మార్పును గమనించాలని కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో కోరారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తిలో 19 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు మొత్తం 68.93 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో గ్రూప్-1 పరీక్షలకు 5130 అభ్యర్థులకు గాను 3536 మంది అభ్యర్థులు నేటి గ్రూప్ 1 పరీక్షకు హాజరు కాగా 1594 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కలెక్టర్ జిల్లా నుంచి నేరుగా ప్రత్యక్షంగా ఈ పరీక్షలను సీసీ కెమెరాల వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, ఎస్పీ కే మనోహర్ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

తెలంగాణ రన్‌ను విజయవంతం చేయండి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు



తెలంగాణాఅవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 12న ఉదయం 6 గంటలకు నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహించే తెలంగాణారన్‌లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని కలెక్టర్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు పోలీస్ స్టేషన్ పెరేడ్ గ్రౌండ్ నుండి జరిగే 2 కె తెలంగాణ రన్‌ను ప్రధానంగా నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం ట్యాంక్ బండ్ వరకు నిర్వహిస్తున్నామని, ఈ రన్‌లో నాగర్‌కర్నూలు యువత, కళాశాలర్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

దళిత బంధు వెంటనే ప్రారంభించాలి




నవతెలంగాణ -తాడూర్

నియోజవర్గానికి ఐదు వేలు యూనిట్లు ఇవ్వాలని, దళిత బంధు వెంటనే ప్రారంభించాలిని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని గుంతకోడూరు కేవీపీఎస్ గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ఐదు వేల యూనిట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది ఏండ్లు కావొస్తున్న దళితులకు అడుగడుగున అన్యాయమే జరిగిందన్నారు. సీఎం పీఠంలో దళితుడు లేడన్నారు. మూడెకరాల భూమి మూడు శాతం మందికి ఇవ్వలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు జరిగిన అన్యాయాలపై పోరాటాన్ని ఉధృతంచేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు అంతటి నరసింహ, చంద్రయ్య, సైదులు, మన్యం, పరశురాములు, కృష్ణయ్య, లక్ష్మయ్య, బంగారయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో సీఎం బహిరంగ సభకు ఇబ్బందులు

నవతెలంగాణ -ఉండవెల్లి

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సీఎం కార్యక్రమం ఇబ్బందుల మధ్య కొనసాగే పరిస్థితి ఏర్పడింది. భారీ బహిరంగ సభకు అధికారులు ప్రయత్నం చేసిన భారీ వర్షం కురవడంతో బహిరంగ సభకు వాహనాలు వెళ్లడం సమస్యగా ఏర్పడుతుందని పలువురు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలో భారీ వర్షం కురవడంతో రైతులు విత్తనాలు విత్తుకునేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఈ వర్షానికి రైతులు మిరప, పత్తి, కందులు తదితర పంటలు విత్తుకోవడానికి అవకాశంగా ఏర్పడింది. సాయంత్రం నుంచి రాత్రి దాకా వర్షం కురవడంతో పొలాలు అదునుగా మారాయి. ఉదయము రైతుల విత్తనాలు విత్తుకోవడానికి సర్వం సిద్ధంగా ఉన్నారు. సీఎం రాకతో భారీ వర్షం కురవడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 సోమవారం 12 జూన్ 2023

గ్రూప్-1 పరీక్ష కేంద్రాల తనిఖీ

నారాయణపేట టౌన్ : ఆదివారం ప్రారంభమైన గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు తో కలిసి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జవాబు పత్రాలను పటిష్ట బందోబస్తు మధ్య తరలించాలని అధికారులకు సూచించారు. ఉదయం10:30గం. లకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 1:00 గంటల వరకు ముగిసింది. అనంతరం వాటిని పటిష్ట భద్రత మధ్య ప్రత్యేక వాహనాలలో తరలించాలన్నారు. పరీక్షకు మొత్తం 2132 మందికి గాను 1511 మంది హాజరైనట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఓ గంట పాటు అదనంగా కేటాయించాలన్నారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్, హతిరం, రాజగనేషణ్ పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్-1 పరీక్షలు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : పటిష్ట బందోబస్తు మధ్య గ్రూప్-1 పరీక్షలు జరిగినట్లు ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించారు. శ్రీ సాయి జూనియర్ కళాశాల, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల, రవి తేజ హై స్కూల్ మొదలగు పరీక్ష కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోనీ పరీక్షా కేంద్రాల దగ్గర పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.7పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు మధ్య పరీక్షలు సజావుగా జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

సీఎం సభ ప్రాంగణం పరిశీలన



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం జరుగనున్న సీఎం సభా ప్రాంగణాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ,డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరాచారికి ఘన సన్మానం



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవం వేడుక లలో భాగంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐదు శతకాలు రచించిన ప్రజ్ఞాశాలి, ప్రముఖ కవివరేణ్యులు వారణాసి నాగేశ్వరరాచారి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాష్ట ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పై పద్యరూపంలో కవిత్వం వినిపించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందజేసి వారణాసి నాగేశ్వరరాచారిని ఘనంగా సన్మానించారు.

నడిగడ్డను నమ్మించి మోసం చేశారు : బీఎస్పీ



ధరూరు : సీఎం కేసీఆర్ నడిగడ్డను నమ్మించి మోసం చేశారని బీఎస్పీ జిల్లా సలహాదారుడు బాల్గరి సురేష్‌బాబు, గద్వాల నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరారాజు, గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి సీసాలా వెంకట్రాంరెడ్డిలు అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఈ నెల 12న సీఎం కేసీఆర్ గద్వాల కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నడిగడ్డ ముద్దుబిడ్డ,పేద దళిత వర్గానికి చెందిన జీ. కృష్ణయ్య ఐఏఎస్‌ను హత్య చేసిన నిందితుడిని వదిలేస్తే ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలన్నారు. జోగులాంబ గద్వాల ఆలయానికి రూ.100 కోట్లు ఇస్తామని ఎందుకివ్వలేదని, దక్షిణకాశీ మీద మీకు ఎందుకింత వివక్ష అని ప్రశ్నించారు. మేము, మీ ఇంటి పక్కన ఉన్న కార్పొరేట్ హాస్పిటల్ అడగలేదని, కనీసం గద్వాలలో వంద పడకల దవాఖాన పూర్తి చేయలేదని అన్నారు. నడిగడ్డ ప్రాంతంలో ఇప్పటికీ బస్సు సౌకర్యం లేని గ్రామాలకు వెళ్లి ఓట్లు అడగగలరా..? సిరిసిల్ల, సిద్దిపేటకు ఇస్తే చాలా? నడిగడ్డకు మెడికల్ కాలేజీ వద్దా? అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కాలేజీ ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలన్నారు. ఫాంహౌస్ నీళ్ల కోసం రూ. 1891 కోట్లతో కొండపోచమ్మ కట్టుకున్నరు..నడిగడ్డ ప్రజల కోసం నెట్టెంపాడు, ఆర్డీఎస్‌ను ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. సీఎం ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాకు ఎన్ని నిధులు ఇచ్చారని.. నడిగడ్డ ప్రాంతానికి ఎంత ఇచ్చారు నిజాయితీగా చెప్పగలరా అని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో అత్యాధునిక వసతులతో కేజీ టు పీజీ పాఠశాల నిర్మించిన మీరు, నడిగడ్డ ప్రాంతంలోని పాఠశాలల్లో బాలికలకు కనీసం మూత్రశాలలు ఎందుకు కట్టించడం లేదో చెప్పాలన్నారు. ప్రగతిభవన్ నుంచి ఫాంహౌస్ వరకు నాలుగు లైన్ల రోడ్డు వేయించి నడిగడ్డ ప్రజలు ప్రయాణం చేస్తే ప్రమాదం జరుగుతదని ఎందుకు భయపడేలా చేశారో.. చెప్పాకే నడిగడ్డలో అడుగు పెట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం - డీకే. రాములు

కోస్గి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కానీ కోస్గి పట్టణానికి సంబంధించి దశాబ్ది కాల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి డీ.కే.రాములు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తున్నదని , అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వెనుకంజ వేస్తున్నదని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో కోస్గిని విలీనం చేసే సమయంలో రెవెన్యూ డివిజన్‌గా కోస్గిని చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి మర్చిపో యారని అన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్న హామీని విస్మరించారని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ బస్సు డిపోలో బస్సుల సంఖ్యను పెంచలేకపోయారని, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించ డంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు పథకంలో విఫలయ్యారన్నారు. సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు కట్టు కోవడానికి ప్రభుత్వం మూడు లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఏ ఒక్కరికి మంజూరి చేయలేదని విమర్శించారు. పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని, కళాశాల స్థాయిని పెంచి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలగా మార్చాలని డిమాండ్ చేశారు. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా అనేక మంది నిరుపేదలు ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డారని వారికి ప్రభుత్వం ఎలాంటి సహా యాన్ని అందించకపోవడం బాధాకరమని అన్నారు. కేటీఆర్ కొడంగల్‌ను దత్తత తీసుకోని దశాబ్ది సమస్యలను పరిష్కారంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనాప్రభుత్వం కోస్గి పట్టణానికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చొరువ తీసుకొవాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అచ్యు తారెడ్డి , కుమ్మరి అంజిలయ్య, మోహన్ జీ, వెంక ట య్య, సాయి రెడ్డి అంబదాస్ , మహిముద్ తది తరులు పాల్గొన్నారు.



సాగని సదువులు



- ఉపాధ్యాయుల కొరత
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఫలితం శూన్యం
- నేడు ప్రాఠశాలలు ప్రారంభం

గట్టు : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్టవేశాయి. దీంతో విద్యార్థుల సదువులు ముందుకు సాగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రం, జిల్లాలోనే విద్యలో వెనుకబడిన మండలం అంటేనే గుర్తుకొచ్చేది మొదటగా గట్టు మండలం. మండలంపై ప్రజాప్రతినిధులు అధికారులు విద్యావ్యవస్థపై చిన్నచూపు చూస్తున్నారనే సందేహం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలుగుతోంది. ఈ ప్రాంత విద్యార్థులు ఏటా విద్యలోనే వెనుకబడి పోతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని మాచర్ల , గట్టు చాగదోన , ఇందువాసి , బోయిలగూడెం తప్పా ఆలూరు, గొల్లఖాన్దొడ్డి గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత.. ఆలూరు పాఠశాలలో తప్పా జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాల పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓగా ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండటంతో పాఠ శాలలు అభివృద్ధి ఎలా చెందుతాయని గ్రామస్తులు ప్రశ్ని స్తున్నారు. గట్టు మండలంలోని మొత్తం పదోతరగతి విద్యా ర్థులు 218 మంది విద్యార్థులున్నారు. వీరిలో 218 విద్యా ర్థులు పరీక్షలు రాయగా అందులో కేవలం 95 మంది మాత్ర మే ఉత్తీర్ణులయ్యారు. అంతేకాకుండా వీటిలో మా చర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 71 మంది విద్యార్థులు ఉంటే అందులో కేవలం 23 మంది మాత్రమే ఉత్తీర్ణులై 48 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఏవిధంగా కొనసాగుతుందో ఇట్టే అర్థమ వుతుందని ఆయా గ్రామాల్లోని ప్రజలు చర్చించు కుంటు న్నారు. ఇది విద్యార్థుల లోపమా .. ఉపాధ్యాయుల లోప మా లేకా ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలా అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఇప్పటివరకు జిల్లా అధికా రులు ప్రజాప్రతినిధులు ఎవ్వరు కూడా పాఠశాలలను పట్టించుకునే నాధుడు కరువవ్వడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా తెలంగాణ సాహిత్య దినోత్సవం



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోనీ బాలభవన్‌లో తెలంగాణ సాహిత్య దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కవులు, కవయిత్రులు, సాహితీవేత్తలు తరలివచ్చి తమ పద్య వచన కవిత్వాలతో తెలంగాణ ఔన్నత్యాన్ని ఆలరింపజేశారు.జ్యోతి ప్రజ్వలనతో కవి సమ్మేళనం కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ , జెడ్పీ చైర్‌పర్సన్ సరిత , కలెక్టర్ వల్లూరు క్రాంతి కలిసి ప్రారంభించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న 40 మంది కవులందరిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం , జ్ఞాపిక, రూ. 1,116/- నగదు పారితోషకంతో ఘనంగా సన్మాంచారు. ఈ సంద ర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి కవులు , కళాకారులు చేసిన కృషి పట్ల జెడ్పీ చైర్‌పర్సన్ ప్రశంసించారు. తెలంగాణ సాధనలో కష్టపడిన కవులు, కళాకారులను సన్మానించుకునే రీతిలో సీఎం చంద్రశేఖర్ రావు సముచిత స్థానం కల్పించి ఆదరిస్తున్నారన్నారు. అభి . వృద్ధి ఫలాలను ప్రజలకు వివరించేందుకు 21 రోజుల పాటు దశాబ్ది వేడుకలు నిర్వహించి రోజుకు ఒక పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరిచే కవితలు రాసి రాష్ట్రాన్ని, జిల్లాను మరింత అభివృద్ధి దిశగా నడిపించాలని ఆకాంక్షించారు.కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధిని వివరిస్తున్నట్లు తెలిపారు. రైతుల పండుగ , చెరువుల పండుగ , పరిశ్రమల ప్రగతి తదితర పండుగలను ఏర్పాటు చేసుకుని వేడుకగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మన జిల్లాలో గడియారం రామకృష్ణ శర్మ ,సురవరం ప్రతాపరెడ్డి లాంటి కవులు ప్రజలకు దారి చూపారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కవులు ఇంకా సాహితీ రంగంలో ముందుకు వెళ్లి అందరిని ప్రోత్సహించే రీతిలో కవితలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఈడి రమేష్ బాబు, డీపీఆర్ఓ చెన్నమ్మ, డీఈవో కార్యాలయ అధికారి ఇందిరా, కవులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో పాలమూర్



ఊట్కూర్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం చలో పాలమూర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు డీకే నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి నారాయణపేట జిల్లా నుంచి మాదిగ, మాదిగ ఉప కులాలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను మోసం చేస్తూ వెయ్యి రోజులైనా వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున మరో పోరాటానికి సన్నధం చేయడం కోసం మాదిగలు నిర్మాణాత్మకంగా ఎదగాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మాదిగ, మాదిగ ఉప కులాలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశానికి మాదిగల రథసారథి మందకృష్ణ మాదిగ సూచనలు మరో పోరాటానికి సిద్ధం చేసే విధంగా తయారు చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రిలే దీక్షలకు టీడీపీ మద్దతు

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని కోటకొండ



గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 33 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రీలే దీక్షలకు ఆదివారం టీడీపీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దామరగిద్ద మండలం కందేన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ గ్రామాన్ని. మండలం కేంద్రంగా ప్రకటించాలన్నారు. కోటకొండ చుట్టూ ఉన్న గ్రామాలను కలిపి కోటకోండను మండల కేంద్రంగా ప్రకటిస్తే ప్రజలకు పాలన సౌలభ్యం మవుతుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి స్పందించి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సినీయర్ నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్, యాబన్న చౌదరి, వద్దినారాయణ, బిమప్ప , నర్సింహులు,పెంటప్ప, సర్పంచ్ విజయలక్ష్మి , జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మరికల్ :మండల కేంద్రంలో,1997-1998 లో పదో తరగతి పూర్తి చేసుకున్న జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఆదివారం వైఎస్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఓ తీపి జ్ఞాపకంగా మిగిలిపోయిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని జరుపుకోవడం ఎంతో సంతో షంగా ఉందని పూర్వ విద్యార్థులు తమతమ అభిప్రాయాలను వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య ఉపాధ్యాయులు, బుచ్చన్న ఉపాధ్యా యులు, లక్ష్మీనారాయణ సార్, లక్ష్మణ్ , శ్రీనివాస్‌రెడ్డి , బాలా జీ ,శ్రీ రాము ,వెంకటేష్ ,సదన్ రావు ఉపా ధ్యా యులు, సరళ కుమారి టీచర్, లక్ష్మి టీచర్ , విన తమ్మ బైంజి, జ్యోతి బైంజి, 1997-98 పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ పూలాబీషేకం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యా యులను సన్మానించారు. తర్వాత పరిచయం చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచే సుకున్నారు. ప్రస్తుతం స్వర్గస్తులైన తమ మిత్రులను గుర్తుచేసుకొని ఇద్దరికీ రూ. 50 వేల నగదును పిల్లలకు సహా యంగా అందించి మానవ త్వాన్ని చాటుకున్నారు. భోజన విరామం తర్వాత మళ్లీ ఉపాధ్యాయుల సందే శాలు, అభిప్రాయాలను వారు ఏకాగ్రతతో విని చివరగా ఉపాధ్యా యులు, మిత్రులందరికీ మెమెంటోలను ప్రదానం చేశారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



ఊట్కూర్ : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని సామాజిక కార్యకర్త కే.నారాయణ, కేవీపీపీఎస్ జిల్లా కన్వీనర్ ఎస్. హజమ్మ అన్నారు. ఆదివారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలన అందరి బాధ్యత అని అన్నారు. బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువగా వలసలు, జోగినీ వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు నరేష్ , నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మాదాసి కురువలు ఐక్యంగా పోరాడాలి : రాష్ట్ర అధ్యక్షుడు



మరికల్ : మాదాసి కురువలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ మదాసి కురువ/మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కురువ చిన్న మల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని 167 జాతీయ రహదారి పక్కల ఉన్న శివాలయం దేవాలయం దగ్గర తెలంగాణ మదాసి కురువ/మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ మాట్లాడుతూ పోరాడితే పోయేది ఏమీ లేదు ,మనది కానీ కులం (కురుమ .. కురువ) ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గతంలో తప్పుడు బీసీ కురువ ,కుల పత్రాలు ఇచ్చినవారందరికీ జాతీయ ఎస్సీ కమిషన్ సిఫాంసుల ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమో నెంబర్ 1268 జీవో నెంబర్ అమలు చేసి ఎస్సీ మాదాసి కురువ కుల ,పత్రాలు జారీ చేయాలని సిఫారస్ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మన రాజకీయ నాయకులకు ఓట్లు కావాలి మనకు జరుగుతున్న అన్యాయం మాత్రం ఎవరూ పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎస్సీ కమిషన్ వరకు మనకున్న జీవోలు గజిట్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆధారాలను కేంద్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పుణ్య ముందు ఉంచితే ఆధారాలను చూసిన తర్వాత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ రాజు శర్మ, సంబంధిత అధికారులను ఢిల్లీకి పిలిపించి, పూర్వ తెలంగాణ రాష్ట్రంలో మాదాసి / మాదారి కురువలకు మ్యానువల్ సర్టిఫికెట్లు ఇచ్చిన కురువ బి సి . బీసీ11 ధ్రువీకరణ పత్రాలు, వాపస్ తీసుకొని మాదాసి/ మాదారి కురువ ఎస్సీ కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలని కేంద్ర ఎస్సీ కమిషన్ మన తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ.. పూర్వ చేతిరాతతో కురువ బీ.సీ బి 11 ధ్రువ పత్రాలు వాపస్ తీసుకుని, మాదాసి /మాదారి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటిదాకా ఇచ్చిన ఆదేశాలు ప్రభుత్వం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకో వాల్సిందిగా కేంద్ర ఎస్సీ కమిషన్ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన తుంగలో తొక్కుతుందన్నారు. కురువలు ఏకం కావాలని, జై మాదాసి కురువ, జై జై మాదాసి కురువ నినాదాలు చేశారు. అలంపూర్ నుంచి గద్వాల వరకు పాదయాత్ర కార్యక్రమం ఈ నెలాఖరులో ఉంటుందన్నారు. పాదయాత్ర కార్యక్ర మంలో ప్రతి గ్రామం నుంచి కురువ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మదాసి కురువ/మదారి కురువ ,ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె సంతోష్, ప్రధాన కార్యదర్శి ధన్వాడ రాములు, జగదీష్, మరికల్ మండల నాయకులు లంబడి తిరుపతయ్య, లంబడి రాములు, అశోక్ కుమార్, లంబడి శ్రీనివాసులు, జే మల్లయ్య జీ. సుదర్శన్ , మాదాసి కురువ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఈవోకు అదనపు బాధ్యతలు



ధరూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహిం చేందుకు జోగులాంబ గద్వాల జిల్లా నోడల్ ఆఫీసర్‌గా జోగులాంబ గ్రేడ్ -1 హెూ దాలో జోగుళాంబ ఈఓ పురందర్ కుమార్‌కు ప్రభుత్వం అదనపు బాధ్య తలు అప్ప గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జోగులాంబ గ ద్వాల జిల్లాలోని దేవదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినో త్సవాన్ని నిర్వహిం చేందుకు వారికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్ప గించింది. ఈవో గద్వాల జిల్లాలోని దేవాదాయశాఖ పరిధి లోని ఆలయా లు, అక్కడి అధి కారులను పాలక మండలి, భక్తులను సమన్వయ పర్చుకొని ఆయా ఆల యాల్లో చేపట్టాల్సిన ఆధ్యాత్మిక కార్యక్రమాలపై తగు సలహాలు, సూచనలు ఇస్తూ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు.